

—'హిమబిందు'

మళ్ళీ ట్రాన్స్ఫర్. నా పదహారేళ్ల సర్వీసులో ఇది ఏడో ట్రాన్స్ఫర్. అక్కడికి నయమే నన్నారు మిత్రులు. "ఒక్కో ఊరులో సగటున రెండేళ్ళైనా పని చేసేవు గదా! ఇంకా గునుపెందుకు?" అన్నారు మా కురువృద్ధులు సీతారామయ్యగారు. ఆయన ఇరవై ఏళ్ల సర్వీసులో పదకొండూళ్ళు చూసేరు. ఏమైనా తప్పేదేముంది గనక? భర్తృహరిని గుర్తుకు తెచ్చుకొని బండి ఎక్కేను. ఇల్లూ గట్రా చూసుకొన్నాక సంసారం తీసుకెళదామని ముందుగా ఒక్కణ్ణే బయలుదేరేను.

రైల్లో కిటికీపక్కనే కూర్చొనేందుకు చోటు దొరకటంతో ట్రాన్స్ఫర్ కలిగించిన వ్యాకులాన్ని ఆ క్షణాన మరిచిపోగలిగేను. సూట్కేసు లగేజీకి కేటాయించబడ్డ పైబెర్తుమీద పెడదామని లేచి, దానిమీద ఓ పెద్దమనిషి (కేవలం ఆకారాన్ని బట్టే అన్నాను!) పడుకొని ఉండటం చూసి కాళ్ల దగ్గిరే పెట్టుకుని కూర్చొన్నాను.

అటు సూర్యుడు కొండల్లోకి పోవటం, ఇటు మా రైలు బయలుదేరటం ఒకటి రెండు నిమిషాల తేడాతో జరిగేయి. కాస్త రైలు వేగం పుంజుకొనే సమయానికి నేను కంపార్టుమెంట్ అంతా కండ్లతో తిరగేసేను. నా కెదురు సీట్లో కూర్చొన్నాయన తదేకంగా పేపరుకేసి చూస్తున్నాడు. నా అంతేనో, అంతకంటె ఓ రెండేళ్లు ఎక్కువో ఉంటుంది వయస్సు. ముఖం చాలా గంభీరంగా ఉంది. ఫాలం మీది ముడతలు అనుభవాన్ని, కళ్లకింది జీరలు అలసటను వ్యక్తం చేస్తున్నాయి. ఆయనకు ఓ అడుగు దూరంలో రెండు పదులు మించని అమ్మాయి కూర్చొని ఉంది. చామనచాయైనా కళగల ముఖం. కోటేరేసినట్లున్న అందమైన ముక్కు. కండ్లు మా పెద్దదాని కండ్లే. తల్లో చేమంతులు వాడి ఉన్నాయి. ఆ పిల్ల సరసనే పదేళ్ల పిల్లాడు జీడీలు తింటూ కూర్చొని ఉన్నాడు. వెధవది, అందమైన జుత్తు, అల్లరి కళ్లూను. వాడు వెనక్కి పరిగెత్తే చెట్లకేసి, టెలిగ్రాఫ్ తీగ మీది కాకికేసీ, ముంచుకొస్తున్న చీకట్లకేసీ చూస్తున్నాడు.

లైట్లు వెలిగేయి.

నా సీటులో ఓ అరగజం అవతల (మీట రనాలేమో!) ఓ డెబ్భైఏళ్ల బామ్మగారు కూర్చొన్నారు, ఎనిమిదేళ్ల మనవరాల్ని ఒళ్లో పెట్టుకుని. ఆ పిల్ల జీడీలు తింటూన్న కుర్రాడికేసి అలాగే చూస్తోంది.

ఈ వెధవ ఒక్కటైనా ఆ పిల్లకిస్తేనా!

"మీ రెండాకండి?" ఎదురుగా కూర్చొన్న అవ్వగారు ప్రశ్నిస్తున్నారు

వారికి సమాధానం చెప్పేను. ఆయనగారు పేపరు మడిచి పక్కన పెట్టి, నే నడగకుండానే తాము వెళ్లే ఊరు చెప్పేరు.

తరవాత జరిగిన సంభాషణను వరసగా చెప్పటం అనవసరం. మొత్తానికి మా సంభాషణలో చాలా విషయాలు దొర్లేయి. అతివృష్టి, అనావృష్టి, కరువులు, నాటకాలు, రాజకీయాలు, పూర్వం సినిమాలు (ఇప్పటి సినిమాలమీద ఆయన సదభిప్రాయం కనపరచలేదు. నేను 'ఇప్పటి సినిమాలు—కాని [illegible]' అన్న విషయమ్మీద చిన్నసైజు ఉపన్యాసం లాంటిది ఇవ్వగలను గాని, 'నలభైఏళ్ళ పీటకింది కొచ్చిన నీకుకూడా ఈ సినిమాలు నచ్చుతున్నయ్యా!' అని ఆయన దులుపుతారేమోనని భయమేసింది!), ఈ కాలపు పిల్లలు, బ్లాక్మార్కెట్టు. . . ఒకటేమిటి? భూమిమీద ఉన్న ప్రతి విషయాన్నీ అలా తాకి వదిలేసేం. ఒకటి రెండు పర్యాయాలు (ఈ కాలపు పిల్లల్ని గురించి మాట్లాడేటప్పుడూ, సినిమాల్ని గురించి మాట్లాడేటప్పుడూ) బామ్మగారుకూడా కల్పించుకోబోయేరు. ఆవిడకూడా చర్చలో పాల్గొనటం నాకు సరదా వేసింది కాని, అన్నగారికి స్త్రీలు మగవారి సంభాషణల్లో పాల్గొనటం ఇష్టంలేదేమో! ఆమె మాటల్ని ఆయన లెక్కలోకి తీసుకోలేదు. మర్యాద కోసం ఒకటి రెండు సార్లు నే నామెతో మాట్లాడే ప్రయత్నం చేసేను కాని, ఎదురుగా ఉన్న పెద్దమనిషి పడనివ్వ లేదు. పైగా ఆమె మాటలు సర్దుకోవటం చూస్తే వచ్చే స్టేషన్లో దిగేలా ఉంది. ఇంకో పది నిమిషాల్లో దిగి వెళ్

బామ్మగారికోసం, మరో రెండు గంటలు 'సెన్స్ ఆర్ నాన్సెన్స్' మాట్లాడే రైల్వే మిత్రుల్ని ఎలా వదులుకోవటం? అందు చేత నేను వారితోనే తలపడ్డాను.

మరో అయిదు నిమిషాల్లో స్టేషన్లో రైలుఆగింది. బామ్మగారు దిగేరు. మళ్లీ రైలు బయలుదేరే లోపల నలుగురు కుర్రాళ్లు ఎక్కేరు మా పెట్టెలో. కుర్రతనం హుషారు వాళ్లన్న తీరులో, వేషంలో, మాటల్లో కూడా కనిపిస్తూంది. నలుగురి వేళ్లమధ్యా సిగరెట్లు. నే నొక్క పర్యాయం ఆ నలుగురికేసి ఊరికే అలా చూసి మళ్లీ అన్నగారి వైపు తిరిగేను. అంతలోనే ఆ నలుగురు దిగి పోయేరు. వెళ్లేప్పుడు వారిలో మూడో యువకుణ్ణి ఎందుకో ఓ క్షణకాలం చూసేను.

"ఒంటరి ఆడపిల్ల ల్లేరుగా! కంపార్ట్మెంట్ నచ్చలేదులా ఉంది!" సన్నగా నవ్వి అంటున్నారు అన్నగారు.

రైలు బయలుదేరింది.

ఆ తరవాత జరుగుతున్న సంభాషణలో నే నాట్టే శ్రద్ధ చూపించలేదు. ఏదో ఊఁ, ఆఁ అంటున్నానేగాని నా మనసు మరేదో విషయం ఆలోచిస్తూంది. ఇందాకా కనపడ్డ నాలుగు ముఖాల్లోనూ ఓ ముఖంలో నాకు తెలిసిన పసిముఖం కనిపించింది చాలా లీలగా! ఎక్కడా? అని మథనపడుతున్నాను. గుర్తు వచ్చీ రాకుండా ఉంది.

"ఏమంటారూ?" తొడమీద చిన్నగా చరిచి అడుగుతున్నారు అన్నగారు.

ఉలికిపడి, "నిజం, నిజం" అన్నాను.

ఆయన నవ్వేరు.

"ఏదో పరధ్యానంగా ఉన్నారు?"

"ఏమీ లేదండి." సర్దుకొన్నాను.

తరవాత స్టేషన్లో కాఫీ తాగుదామని అన్నగా రాహ్వానించటంతో దిగేను. నోరు తియ్యగా, చేదుగా ఉండటం వల్ల కాఫీ తాగేనన్న విషయం గుర్తు వస్తూంది తప్ప, మెదడు 'ఇందాకటి ముఖాన్ని గురించే ఆలోచిస్తూంది. పెట్టెలో ఎక్కి సీటులో కూర్చోబోతూ ఏవో కొత్త వస్తువులు కనిపించి తగ్గేను. సీటులో ఉన్న గోల్డ్ఫ్లాక్‌పెట్టె, అగ్గిపెట్టె చేతి లోకి తీసుకొన్నాను. కింద చిన్న చీటీ ఉంది. పైన "శేఖరం మాస్టారికి" అని రాసి ఉంది. గబుక్కున తీసి చూసేను.

"మీరు నన్ను క్షమించాలి, మాస్టారూ! ఆ రోజు మీరు నా కోసం సిగరెట్లు మానేసిన తరవాత నేను మీకోసం భవిష్యత్తులో సిగరెట్ కాల్చవద్దను కొన్నాను. మిత్రుడి వివాహానికి వెళుతూ సరిగా ఈవేళే సిగరెట్ కాల్చేను. నా తప్పు దిద్దటానికేమో ఇన్నాళ్లకు మళ్లీ మీరు కనిపించేరు. మీరు కనిపించిన ఈ శుభ సమయంలో నా చేతిలో సిగరెట్టే లేకపోతే మీకు పాదాభివందనం చేసే వాణ్ణి. ఈసారికి క్షమించండి. ముం దెప్పుడూ కాల్చను.

ఇక నా విషయం. మీ ఆశీర్వాదం వల్ల ప్రయోజకుణ్ణయ్యేను. ఎల్. ఐ. సి. లో పని చేస్తున్నాను. నెలకు మూడు వందలు వస్తాయి. ఇటీవలే వివాహమయింది. నాన్న నా దగ్గిరే ఉన్నారు. త్వరలో మీ దర్శనం చేసు కొంటాను. మీ చిరునామా తెలుపుతూ క్రింది అడ్రెసుకు జాబు రాయండి.

నమస్సులతో...
శిష్యుడు,
—రాంబాబు."

కింద అడ్రెసు ఉంది.

'హరి వెధవా! రాంబాబా! ఇందాకటి నించీ జ్ఞాపకం రాక మల్లగుల్లాలు పడుతున్నాను.' పైకే అన్నట్లున్నాను.

---

**పొగ తాగడం తప్పు కాదు. పాపం అంతకన్న కాదు. కేవలం అదొక అలవాటు మాత్రమే. అయితే వ్యసనంగా పరిణమించే అలవాటు. డబ్బుతోబాటు ఆరోగ్యాన్ని కూడా హరించే అలవాటు. మనిషిని బానిసను చేసే అలవాటు. అలాంటి అలవాటు చిన్నతనంలో అయితే ఉజ్జ్వలమైన భవితవ్యం ఏమవుతుందో ఊహించడం కష్టం. అయితే ఎదుటి వారికి హితవు చెప్పే అర్హత పొగ తాగని వారికే ఉంటుంది.**

---

"ఏమిటండోయ్? స్వగతం ప్రకాశం చేస్తున్నారు. ఎవ రా రాంబాబు?" అన్న గారు అడిగేరు.

"నా శిష్యుడండీ!" ఉత్తరం ఇచ్చేను.

నా కిప్పుడు రాంబాబు సిగరెట్ కాల్చాడని కోపం ఏమీ లేదు. వయసు లోని సరదా అది. సిగరెట్ కాలిస్తే ఏమయిందిట! కాని వాడు మంచివాడు. వాడివల్ల కాకపోతే నే నిన్నేళ్లు సిగరెట్ కాల్చకుండా ఉండగలనా! వాడు ప్రయోజకుడయ్యేడు. నా కది చాలదూ! చాలా సంతోషంగా ఉంది నాకు. పిచ్చి వెధవ, దిగిపోయినట్లున్నాడు.

"ఇందండి ఉత్తరం. విషయం మాత్రం అర్థం కాలేదు!" చిన్నగా నవ్వే రాయన.

"చెబుతాను. కూర్చోండి!" అన్నాను. నాకూ ఆ విషయం జ్ఞాపకం చేసుకో వాలని కుతూహలంగానే ఉంది.

ఆయన కూర్చోబోతూ నా చేతిలో సిగరెట్‌పెట్టె చూసేరు.

"చెప్పేరు కాదేం? గోల్డ్‌ఫ్లాక్ సిగరెట్టంటే నాకు ప్రాణం! అప్పు డప్పుడూ ఇలా మీ బోటివాళ్ల కంపెనీలో కాలుస్తుంటాను. ఇందాక రెస్టరెంట్‌లో లేవన్నాడు."

నేను సిగరెట్‌పెట్టె ఇచ్చేను. ఆయన సిగరెట్ వెలిగించుకొని, "మీరూ కాల్చండి!" అన్నాడు.

నే నే మాలోచించుకొంటున్నానో ఆయనకు తెలీదు.

"కాల్చమంటారా?" అన్నాను.

"భలేవారు! అదేం మర్యాద? వెలిగించండి!' అన్నా రాయన.

సిగరెట్ నోట్లో పెట్టుకొన్నాను. అన్నగారు వెలిగించేరు.

పదిహేనేళ్ల తరవాత తొలి గుక్క పీల్చి వదిలేను. ఆయనగారు కొంచెం వక్కపొడి నా చేతిలో ఉంచి, "చెప్పండి, మరి!" అన్నారు.

వక్కపొడి నోట్లో ఉంచుకొని, సిగరెట్ రెండు గుక్కలు పీల్చి మొదలెట్టేను.

* * *

'నేను మొట్టమొదట పనిచేసిన స్కూల్లో తొమ్మిదో తరగతి చదివేడు వీడు. చాలా చురుకైన వాడు. తొలిరోజు క్లాసులో చూసినప్పుడే వాడంటే నాకో రకమైన వాత్సల్యం ఏర్పడింది. అకారణంగా కాదు. వాడి కండ్లలో తెలివీ, ముఖంలో అమాయికత్వం నన్నాకర్షించేయి. వయస్సుకు పన్నెండేళ్ల వాడయినా వాడి లక్షణాలన్నీ ఈడుకు మించినవే! భయక్తుడుకాడు. చాలా విధేయతతోనూ ఉండేవాడు. క్లాసులో వా డడిగే ప్రశ్నలు చాలా తెలివిగా ఉండేవి. ఒక్కోసారి వాడి సందేహాలు నా కనుమానాలు తెచ్చేవి. అయినా శ్రమపడి పుస్తకాలు వెదికి, వాడి సందేహాలు తీర్చేవాణ్ణి. క్రమేపీ వాడి పట్ల నాకు వాత్సల్యం అధికమయింది. వాడూ నాపట్ల ఎంతో గౌరవాభిమానాలు చూపేవాడు.

అప్పుడు నాకు పాతికేండ్లు. పెద్ద దాన్ని ప్రసవించేందుకు మా ఆవిడ పుట్టింటికి వెళ్లింది. హోటల్లో భోంచేసి ఇంట్లో ఒంటరిగా ఉండేవాణ్ణి. ఆ సమయంలో నాకు రాంబాబు మంచి కాలక్షేపం. నేను వాడి కేవేవో విషయాలు చెబుతూండేవాడిని. అన్నీ వింటూ రాంబాబు అనేవాడు— "మీ రెందుకు, మాస్టారూ, రోజు కిన్ని సిగరెట్లు కాలుస్తారు?" అని.

నాకు సిగరెట్టలవాటు హైస్కూల్లో చదువుకొనే రోజులనుంచీ ఉంది. అప్పటి సహవాసదోషం అది. రోజుకు రెండు మూడు పెట్టెలు తేలిగ్గా ఊది పారేస్తూంటాను. అప్పుడప్పుడూ దగ్గుతో బాధపడ్డంకూడా కద్దు. అయినా చిన్ననాటి అలవాటెలా పోతుంది?

సిగ్గనిపించినా నవ్వి ఊరుకొని ప్రసంగం మార్చేవాణ్ణి.

అలా నడుస్తూంది మా మధ్య అనుబంధం. ఈ మధ్యలో ఓసారి రాంబాబు నాన్నగారు నాతో మాట్లాడేరు. ఆయన పేరు శంకరంగారు. ఆయన ఎలిమెంటరీస్కూల్లో టీచరు. రాంబాబుకు రెండేళ్లప్పుడు ఆయనకు భార్యావియోగం సంభవించింది. వీ డొక్కడే ఆయన సంతానం. రాంబాబుకు తండ్రివద్ద ప్రేమతోబాటు భయమూ, భక్తీకూడా ఉండేవి. రాంబాబు తీరు చూస్తే శంకరం గారు వాడికి చక్కని శిక్షణ ఇచ్చేడనుకొనే వాణ్ణి.'

"అంతేగదండీ మరి. పిల్ల ల్దేముంది? మన మిచ్చే శిక్షణలో ఉంటుందిగాని!" అన్నారు అన్నగారు, చొరవగా రెండో సిగరెట్టు వెలిగించుకొంటూ.

నాకు మధ్యలో ఆపటం ఇష్టం లేదు. రాంబాబు కథ ఇప్పుడు నిజానికి నాకు నేను చెప్పుకొంటున్నాను. అన్నగారు మాత్రం తా నొక శ్రోత నంటూ ఉన్నానని జ్ఞాపకం చేస్తున్నారు. నిజానికి నే నీ కథ చెప్పటానికి మూలం వారు కదా!

"ఇంకో సమిధ అంటించండీ!" అన్నారు అన్నగారు.

"వద్దండీ!" అన్నాను నేను.

దానిమీద కుతితోగాదు, పదిహేనేళ్ల తరవాత నే నీవేళ సిగరెట్టు కాల్చింది.. నిజాని కిప్పుడు సిగరెట్‌కు ఎట్టి ప్రాధాన్యమూ లేదు. సిగరెట్ కాల్చటంలోను, కాల్చకపోవటంలోను గల తేడా గుర్తించే దశ దాటిపోయింది నాకు రాంబాబు చలవ వల్ల. మరెందుకు కాల్చేను అంటే, రేపు రాంబాబు కనపడ్డప్పుడు, "వెర్రి నాయనా! సిగరెట్ కాలిస్తే మాత్రం అలా నాకు కనపడకుండా పోతావుట్రా? అయినా ఇన్నేళ్లు సిగరెట్ ముట్టుకో కుండా ఉన్నావు గదా! భలేవాడివి. నే నేం చేసేనో తెలుసా! నీవు ఉంచిపోయిన సిగరెట్‌పెట్టె సొమ్ము జేసేను" అని నవ్వి, ఆ సిగరెట్ ఉదంతాన్ని తేలిగ్గా కొట్టిపారేసి, వాడు నొచ్చుకోకుండా చెయ్యాలని. అవును మరి! వాడు నా బిడ్డలాంటి వాడు. పెద్ద లనుకొన్న వారు తప్పులు చాలా ఫ్రీగా చేస్తూండగా, చిన్న వెధవ సిగరెట్ కాలిస్తే ఏమయిందిట?

"[illegible] వెళుతున్నారు.

కానివ్వండి, మరి!" నవ్వుతూ సన్నగా మందలించేరు అన్నగారు.

నేను మళ్లీ ప్రారంభించేను. రైలు వేగంగా పరుగెడుతూంది.

'శంకరంగారు చాలా పెద్దమనిషి; మర్యాదస్థుడూను. ఆయన చెబుతూండే వాడు, "మాస్టారూ! వాడికి మీ రంటే ప్రాణం. మీరు వచ్చిన తరవాత వాడింటి పట్టున ఉండటమే లేదు. మీరు నా కంటె చిన్నవారైనా ఒకటి అర్థిస్తున్నాను. వాడు తల్లిలేని బిడ్డ. రెండూ నేనై పెంచేను. వాడు భవిష్యత్తులో మంచి వృద్ధిలోకి రావాలన్న ఒక్క వాంఛే నన్ను బతికిస్తూంది. ఉపాధ్యాయుడుగా మీరు వాడి భవిష్యత్తుకు చేయగలిగింది చేయండి, మాస్టారూ! మీకు దేవుడు మేలు చేస్తాడు" అని.

దాంతో నాకు రాంబాబుపట వాత్సల్యం, ప్రేమా ఇంకా పెరిగేయి. ఆ తరవాత మూడు నాలుగు మాసాల్లో వాడి కన్నింట్లోనూ చాలాతర్ఫీదిచ్చేను. క్లాసులో మంచి మార్కులు రావటం అలా ఉంచి, రోజూ పేపర్ చదవటం, తెలీని పదాలకు అర్థాలు స్వయంగా డిక్షనరీ చూసి తెలుసుకోవటం, మంచి పుస్తకాలు చదవటం. . . ఇలా మా ఇద్దరి మధ్య ఉన్న ఈ బంధం కొందరి అసూయకికూడా కారణమయిందన్న అతి క్షుద్ర విషయం కూడా గుర్తు వస్తూందిప్పుడు. వాడితో నన్ను గురించి చెప్పేటప్పుడు మీ మాస్టారని, నాతో వాణ్ణి గురించి చెప్పేటప్పుడు మీవాడని అనేవాళ్లు పిన్నలూ, పెద్దలూను.

ఇది మా ఇరువురికీ ఆనందాన్నే కలిగించింది.

ఇలా గడిచేయి రెండు మాసాలు. ఓ రోజు సాయంకాలం పార్కులో ఉండగా శంకరంగారు వచ్చేరు.

రండి, రండి అన్నాను. సిగరెట్ పారవేస్తూ.

శంకరంగా రెందుకో విచారంగా ఉన్నట్లు కనిపించేరు. ఆయన కూర్చున్నాక ఓ అరక్షణం విరామమిచ్చి, ఏమిటిలా ఉన్నారని అడుగుదామనుకొని, "ఏమిటిలా వచ్చేరు?" అన్నాను.

"ఏం లేదండీ. ఓ ముఖ్య విషయం మాట్లాడాలని వచ్చేను" అని ఆగే రాయన.

డబ్బేమైనా కావాలేమో ననుకొని, "చెప్పండీ. ఫరవాలేదు" అన్నాను.

శంకరంగారు ఓ నిమిషం ఆగి అన్నారు:

"మరేమీ లేదండీ! ఈమధ్య రాంబాబు సిగిరెట్లు కాలుస్తున్నాడని అనుమానంగా ఉంది. అనుమానం కాదు, నమ్మకమే. ఒకటి రెండు పర్యాయాలు నే చూసేను. నేను [illegible] బాకరిం చేదశ్.

కోండి. ఆ పనివల్ల ప్రయోజనం ఉండదేమోనని మీ వద్దకు వచ్చేను. నిండా పన్నెండేళ్ళు లేని వెధవ ఇప్పటినించే సిగరెట్లు మొదలెడితే ఆరోగ్యం పాడవదు టండీ! మీరు చెబితే వాడు కాదనడు. దయచేసి ఓ మారు ప్రయత్నించండి."

నేను నిజంగా ఆశ్చర్యపోయేను. రాంబాబేమిటి? సిగరెట్లుకాల్చడమేమిటి?

"అదేమిటిలెండి. ఎందుకు కాల్చకూడదు? పిల్లవెధవలు. వాళ్ల బుద్ధులు క్షణంలో మారుతూంటాయి."


నా శ్రోత మళ్లీ అడ్డు తగిలేడు, ఏదో కామెంటుతో. దాన్ని సాగదీసే పేషెన్స్ నాకు లేదు. మీ కామెంటు గుర్తించానన్నట్లుగా ఓ చిరునవ్వు నవ్వి, అన్నగారికి మూడో సిగరెట్‌కూడా ఇచ్చి నేను చెప్పుకుపోవటం మొదలెట్టేను.

'శంకరంగారు వెళ్లిపోయేరు. ఆలోచనలతో నేను మిగిలేను. రాంబాబుకు పన్నెండేళ్లిప్పుడు. వాడింత చిన్న వయస్సు నుంచే సిగరెట్లు అలవాటు చేసుకొంటే . . . ఏమో! ఆరోగ్యం పాడవవచ్చు, పాడవకపోనూవచ్చు. ఏమైనా అది దురభ్యాసం. ఓ రకంగా వ్యసనం. తలిదండ్రులు పిల్లవాడిలోను, ఉపాధ్యాయుడు విద్యార్థిలోను చూట్టాని కిష్టపడని అలవాటు. ఇవన్నీ కాకపోయినా సిగరెట్ కాల్చడంలో ఓ బలహీనత ఉంది. అందరిముందు కాల్చలేం గదా! చాలా పెద్దవాళ్లమయ్యేదాకా కొందరు వ్యక్తుల ఎదురుగా సిగరెట్ కాల్చలేము. అలా తప్పు చేయటం, దాచుకోవటం లాంటి స్థితులు రాంబాబు కెందుకు కలగాలి? నా కిష్టం లేదు. అంచేత వాడు సిగరెట్లు మానెయ్యాలి. ఎలా? నేను చెబితే సిగరెట్లు కాల్చటం మానేస్తాడని శంకరం గారన్నమాట నిజమే కావచ్చు. అయినా నేనెలా చెప్పను? రోజుకు మూడు నాలుగు పెట్టెలు తగలేసే పెద్దమనిషిని? మరి మార్గం?

ఆ రాత్రి రాంబాబు వచ్చి వరామూలుగా చదువుకొంటూంటే నేను వాడికి తెలీకుండా వాడికేసి చూస్తూ నా సమస్యను గురించి ఆలోచించసాగేను. వరసగా నాలుగు సిగరెట్లు తగలేసేక ఒక్కటే మార్గం కనిపించింది. కష్టమైనా, సుఖమైనా నేను ముందుగా సిగరెట్ మానెయ్యాలి. ఆ పని చెయ్యకుండా నేను రాంబాబు కెన్ని నీతిబోధలు చేసినా ఫలితం ఉండదు. ముందు అలా చెయ్యటానికి కాన్షన్ ఒప్పుకోదుకూడాను. అలా సిగరెట్లు మానెయ్యటం గొప్పతనంగా భావించేనో, అదో పెద్ద త్యాగమనుకొన్నానో, మరింకేమిటో చెప్పలేను గాని సిగరెట్లు మానెయ్యటానికి

చాలా కుతితో, చిరాకుతో ప్రేమగా కాల్చేను.

అంతే, మాస్టారూ! ఆ తెల్లారిన తరవాత నేను సిగరెట్ కాల్చలేదు. పదిహేనేళ్లకి ఈవేళ్లే మళ్లీ కాల్చేను. మొదట్లో సిగరెట్ కాల్చకుండా ఉండగలనా, లేనా!' అని వారం రోజులు పరీక్షించుకొన్నాను. కొత్తల్లో కాఫీతాగగానే భోజనం చేయగానే సిగరెట్‌మీదకు మనసు పీకేది. బలవంతాన ఆపుకొనేవాణ్ణి. వారం రోజులు గడిచేపాటికి సిగరెట్ నా కంత అవసరమనిపించలేదుగూడాను. ఆమధ్య రాంబాబే ఓమా రన్నాడు, "సిగరెట్లు పూర్తిగా ఎట్లా



ఒక్కడు...      ఫోటో—బాలాజీరావు పి. (గుంతకల్లు-2)

మానేసేరు, మాస్టారూ? మీరు భలే వారే!" అని. నేను నవ్వి ఊరుకొన్నాను.

సిగరెట్లు మానేసిన పది, పన్నెండు రోజులకు ఓ రోజు రాంబాబును తీసుకొని ఊరిబయట పొలాల్లోకి వెళ్లేను. రాంబాబు ఏవేవో చెబుతున్నాడు. నేనేదో పరధ్యానంగా ఊంకొడుతూ విషయం ఎలా ప్రారంభించాలా అని ఆలోచిస్తున్నాను. కాసేపలా ఆలోచించిన తరవాత రాంబాబుకేసి తిరిగి సూటిగా అడిగేను:

"చూడు, బాబూ! సిగరెట్లు కాలుస్తున్నావుటగా?"

రాంబాబు ఉలిక్కిపడ్డాడని అనుకొని వెంటనే అన్నాడు:

"భలేవారే! ఎవరు చెప్పేరు, సార్!"

"ఎవరు చెప్పేరన్నది ప్రశ్న కాదు. ఇన్నాళ్ళు మనం కలిసిమెలిసి ఉన్న తరవాత నీ వింత చిన్న విషయానికి అబద్ధమాడితే నే నీ ఊరు రాలేదనే అనుకొంటాను. నిజం చెప్పు." చాలా తీవ్రంగా అన్నానేమో, రాంబాబు వెర్రి ముఖం వేసుకొని చూసేడు నా వంక. వాడి కళ్లలో భయం కనిపించింది. వెంటనే ఒప్పుకొన్నాడు.

"పొరబాటే, మాస్టారూ! ఈ మధ్య కాలుస్తున్నాను."

"అది ఎంత చెరుపో ఆలోచించి, నిన్ను మానెయ్యమని చెప్పే అర్హత నాకు రావాలనీ నేను పదేళ్లుగా కాల్చిన సిగరెట్లు మానేను. నీవీ మాట గుర్తుంచుకొంటే చాలు." నే నన్నాను.

రాంబాబు కళ్లలో నీళ్లు తిరిగేయి.

"ఇంకెప్పుడూ కాల్చను, మాస్టారూ!" అన్నాడు దాదాపు ఏడుస్తూ.

వాణ్ణి దగ్గిరికి తీసుకొన్నాను. తరవాత శంకరంగారు నన్నభినందించేరు.'

ఓ నిమిషం ఆగేను. రైలు చీకట్లను చీల్చుకొంటూ పరిగెత్తుతూంది. బయట నీలాకాశంలో మెరిసే చుక్కలు. అన్నగారి సీట్లో కూర్చొన్న అమ్మాయి ఎక్కడో దిగిపోయినట్లుంది. జీడీలవెధవ నిద్రకు పడ్డాడు. అన్నగారు కళ్లు నులుముకొని

# 'బహుపరాకు భోజనం!'

"బస్సు పైమవుతూంది. ఏమి టా 'బహుపరాకు భోజనం!' ... కానీ తొందరగా" అన్నాడు తాతయ్య.

మా తాతయ్య గద్దించాడంటే మా గుండెల్లో కరికిరి పొగబండి కటకటాలమీద పరుగెత్తినట్టే ఉంటుంది. ఇడ్లీ చల్లగా ఉన్నా సాంబారు చుర్రు మంటున్నది. అప్పుడే చెడిపోయిన ఇంజన్‌గొట్టంలో నుండి వచ్చే పొగలాగా కాఫీకప్పులోనుండి కషాయం పొంగుతున్నది.

ఎంత కష్టపడ్డామో మాకే తెలుసు. ఆదరా బాదరా ఆ ఇడ్లీముక్కలను నంజుకొని ఆ కాఫీని తాగి బయటుపడ్డాము.

తాతయ్య అన్నట్లే అయిపోయింది. ఆ బస్సు ఉంది కానీ టిక్కెట్లు అయిపోయాయన్నారు.

"వెధవలు చెబితే వింటారా? ఎంతసేపు తినడం? కూచున్నామా, లేచామా అని లేదే" అంటూ సాగబారాడు.

తాతయ్య కూచుంటే కూచోవాలి. లేచాడా లేవాలి. కాస్త తప్పితే ప్రళయరుద్రుడై మండిపడతాడు. దట్టమైన అడవిలో పెద్ద తిప్పమీదనుండి ముళ్ల పంది దొర్లినట్లు ఆ వచ్చే లారీలను, బస్సులను, కార్లను, జట్కాలను, సైకిళ్లను, సైకిల్‌రిక్షాలను దూసుకొంటూ తాతయ్య వెళ్లి వెళ్లి రైలుస్టేషన్లో ప్రవేశించాడు.

కొంత కష్టపడ్డా రొట్టె విరిగి నేతిలో పడినట్లయింది. రైల్లో కూచుంటే వెడుతున్నది రైలా, ఈ కొండలూ గుట్టలా అనే సందేహం వచ్చింది.

తాతయ్య దిట్టంగా కాళ్లు చాచి పడుకొన్నాడు. ఊపిరి పీల్చి "బస్సులో అయితే గంటలో ప్రయాణం ఈ రైల్లో మూడు గంటలు ఏడవాలి" అన్నాడు.

మూడు రోజులైనా ఇలాగే చూస్తూ ఉండి పోదామన్న మాకు తాతయ్యమీద కోపం వచ్చింది. కానీ తాతయ్య మాటకు బదులు చెబితే చివాట్లు తప్పవు.

చిట్టిబాబు మెల్లగా తాతయ్య ప్రక్కనే ఒదిగి కూర్చున్నాడు. వాడంటే మాత్రం తాతయ్యకు ఎంతో ఇష్టం. ఎప్పుడూ ఏదో అడగడమే వాడి పని. ఏవో చెప్పడమే తాతయ్యకు ఉద్యోగం. వింటున్నట్లే నటిస్తూ సమయం దొరికినప్పుడు జారుకొనేవాళ్లం. రైల్లో మరో చోటికి వెళ్లడం వీలుకాదు కనక విధిలేక కూచోవాల్సి వచ్చింది.

'బహుపరాకు భోజనం' ఎట్లా ఉంటుంది, తాతయ్యా!' మెల్లగా అడిగాడు చిట్టిబాబు.

తాతయ్య చివాలున లేచి కూచున్నాడు. ఎక్కడ పాట లందుకొంటాడేమోనని భయం వేసింది నాకు. ఎందుకంటే తాతయ్య గొంతు కొత్తగా వచ్చిన రైలు కూతలాగా ఉంటుంది. రాగం తీస్తే మా మునిసిపాలిటీ సైరన్‌మోతకంటే గట్టిగా ఉంటూ ఇంకో మూడు నిమిషాలు అధనంగా సాగుతుందా రాగం!

"మన జమీందారున్నాడే వాళ్ల తాత 'బహుపరాకు భోజనం' తినడం నేను చూశాను" అన్నాడు తాతయ్య.

బాలప్రభ

"మనంకూడా తిందామా" అన్నాడు చిట్టిబాబు. వాడెప్పుడూ అంతే.

"నీకూ, నాకూ దొరుకుతుందారా అది రాజభోజనం" అంటూ ఆరంభించాడు తాతయ్య.

"చూడూ, అదో ఆ కొండమీద పెద్ద బండ కనిపిస్తుందే అంత పెద్దబల్ల. ఆ బల్ల దగ్గర పెద్ద కుర్చీ. దొరవారు ఆ కుర్చీలో కూచునేవారు. ఆ బల్ల చుట్టూ ముగ్గురు వడ్డించేవాళ్లు నిలబడేవారు. ఆ ఎదురుగా పెద్ద తలపాగాతో చేతిలో సన్నని కర్రతో ఓ మనిషి నిలబడేవాడు. అప్పుడు 'బహుపరాకు భోజనం' వడ్డించేవారు. బల్లమీద ఎన్నో రకాల వడ్డనలుండేవి. ఆ కర్ర పట్టుకొన్న మనిషి—

"అహో రాజాతిరాజ
రాజగంభీర
రాజమార్తాండ
మహారాజ వేంకటపతి దేవరవారికి బహుపరాక్" అనేవాడు.

దేవరవారు ఎంతో ఠీవిగా వాడివైపు చూచేవారు.

"చిత్తగించండి, దేవరవారు. మీకు కుడివైపు బంగారుపళ్లెరంలో కుందేటి పలలం" అని వాడంటే దేవరవారొక ముక్క నెత్తి నోట్లో వేసుకొని రుచి చూచేవారు.

రెండు నిమిషాలు గడిచాక మళ్లీ రాజాతిరాజ పాట పాడి—

"చిత్తగించండి, దేవరవారు. మీ ఎడమచేతికి మూడో పళ్లెంలో పావురాయి మత్స్యమాంసం" అనేవాడు.

మళ్లీ దేవరవారు ఒక ముక్క నెత్తి రుచి చూస్తూ పరధ్యానంగా పైకి చూస్తూ కూచునేవారు.

తరవాత రాజాతిరాజ పాటను ఆలాపించి—

"చిత్తగించండి. దేవరవారు, మీకు సూటిగా రెండో పళ్లెంలో లేడిగుండెలనంజుడు" అనేవాడు.

దేవరవారా ముక్కలను చవిచూస్తూ ఏవో రాజకీయాలను గురించి దీర్ఘాలోచనానిమగ్నులయ్యేవారు.

ఇట్లా చిట్టికోళ్ల వడియాలనుండి పావురాలు, పూరేళ్లు, బెళవాయిలు, కౌజులు, కరకట్లుదాకా నలభై యాభై రకాలు రుచులు చూడడంలోనే ఆయన కడుపు నిండి ఉంటుందని గ్రహించిన వెనక దేవరవారి చేతి నౌకరు ఎత్తిపడితే, ఇంకొకరు కడిగేవారు. మరొకరు తువ్వాలుతో తుడిచేవారు. అప్పుడుగానీ 'బహుపరాకు భోజనం' ముగిసేది కాదు. అందుకే పిచ్చాపాటీ మాట్లాడుకొంటూ గంటలకొద్దీ తింటూ కూచునే వాళ్లను 'బహుపరాకు భోజనరాయు' ళ్లనేవారు" అన్నాడు తాతయ్య.

"ఆ దేవరవారు ఏమైనారు, తాతయ్యా" అన్నాడు చిట్టిబాబు.

"చచ్చి స్వర్గాన ఉన్నాడు" అన్నాడు తాతయ్య.

"అదేమిటి, తాతయ్యా! పూటకే అన్ని పిట్టల్ని తినే దేవరవారు స్వర్గానికెట్లా పోతాడు?" నాకుతెలియకనే అనేశానో, లేదో తాతయ్యకు కోపం వచ్చేసింది.

ఇంకేముందీ. . . మహోగ్రుడైపోయాడు.

"ఒరేయ్, ఎంత మాటన్నావురా! రాజులంతా దేవతా స్వరూపులురా, వాళ్లు చస్తే స్వర్గానికే పోతారు.

---

సున్నితంగా ఆవలించి, కొసన చిటిక వేసేరు. పెట్టెలో ఇంకొక్క సిగరెట్ ఉంది. అది వారి కిచ్చి నేనే స్వయంగా వెలిగించేను. ఆయన చాలా ఆనందంగా పొగ పీల్చి పొదుపుగా కొంచెం కొంచెం వదులుతూ, సన్నగా నవ్వి, "మీ కథ అయిపోయినట్టేనా?" అన్నారు.

"భలేవారు. ఇంతవరకు కథ లేదు. ఇక ముందున్నదే కథ. చాలా ఓపిగ్గా వింటున్నందుకు థాంక్స్. అయిదు నిమిషాలు ఓపికపడితే మీ సిగరెట్టూ, నా కథా ముగుస్తాయి" ...న్నాను నేను.

"కమాన్!

'మా
...నెలో

...కొంటూండగా ట్రాన్స్ఫర్ ఆర్డరు వచ్చింది. సహోపాధ్యాయులు, పిల్లలు వీడ్కోలు చెప్పేరు. రాంబాబు సరేసరి. వాడు గుడ్లనీరు కుక్కుకుంటున్నాడు.

స్టేషనుకు శంకరంగారూ, రాంబాబూ వచ్చేరు. రైల్లో కూర్చొన్నాను. రైలు బయలుదేరటానికింకా పది నిమిషాలు వ్యవధి ఉంది. శంకరంగారు రాంబాబు చేతికి అయిదు రూపాయ లిచ్చి పండ్లు తెమ్మని పంపేరు. వాడలా వెళ్లగానే శంకరంగా రన్నారు:

"మీరు నన్నొకందుకు క్షమించాలి. రాంబాబు నిజంగా సిగరెట్లు కాల్చలేదు మీ రివి మానగలరని వాడి విశ్వాసం. మీ మీద వాడు తీసుకొన్న చనువులో నా కంత దోషం కనిపించక వాడు చెప్పినట్లు చేసేను. ఈ విషయంలో మీరు మమ్మల్నిరువురినీ క్షమించాలి!"

ఓ అర నిమిషంపాటు ఆశ్చర్యంనుండి తేరుకోలేకపోయేను. రాని వెనకనే రాంబాబు మీద చెప్పలేని అభిమానం కలిగింది.

పండ్లు తీసుకొని రాంబాబు వచ్చేడు. రైలు దిగి వాణ్ణి మనఃస్ఫూర్తిగా దగ్గరికి తీసుకొని ఫాలం ముద్దు పెట్టుకొన్నాను. వాడు సిగ్గుపడిపోయేడు.

...లో మరిచిపోలేన్రా,

"అరెరే! కళ్లు తుడుచుకోండి! మీరు చాలా సెన్సిటివ్‌లా ఉన్నారు." అన్నగారంటున్నారు.

కండ్లు తుడుచుకొంటూ అన్నాను: "అంతే, సార్! ఆ తరవాత పదిహేనేళ్లకు ఈవేళే మళ్లీ సిగరెట్ కాల్చేను. సరిగ్గా పదిహేనేళ్లు."

"వ్రతభంగం చేయించేనన్న మాట." సన్నగా నవ్వే రాయన.

"అదేంలేదులెండి. సిగరెట్టుకు కాదిక్కడ ప్రాధాన్యం. రాంబాబు మనసుకు" అన్నాను నేను.

ఆయనగారూ తల ఊపేరు.

రైలు అలా వెళుతూనే ఉంది. ★